

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 6 నవంబరు 2025 పేజీలు 8


## శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి పరశురాముడు దేవాలయం సామూహిక కార్తీక పౌర్ణమి దీపోత్సవం కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి పరశు రాముడు దేవాలయం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక కార్తీక పౌర్ణమి దీపోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే కి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జమ్ములమ్మ అమ్మవారి దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పౌర్ణమి సందర్భంగా అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే. పవిత్రమైన కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీక పౌర్ణమి సందర్భంగా జమ్ములమ్మ దేవాలయంలో ప్రాంగణంలోని పుష్కర ఘాటు నందు సామూహిక కార్తీక పౌర్ణమి దీపోత్సవం ఎమ్మెల్యే చేతుల మీదుగా దీపంలో వదలడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి దేవాలయ దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు కానుక ను క్యూ. ఆర్ పద్ధతి ద్వారా ఫోన్ పే ద్వారా కూడా భక్తులు కానుకలు సమర్పించడానికి క్యూ.ఆర్ కోడ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే. అదేవిధంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళలకు అమ్మవారి కానుకను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు. హిందువులకు పవిత్రమైన మాసంలో కార్తీక మాసం కూడా ఎంతో పవిత్రమైన మాసం ఈ కార్తీకమాసం నందు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో





పూజా కార్యక్రమంలో నిర్వహిస్తారు అదేవిధంగా కార్తీక మాసంలోని కార్తీక పౌర్ణమి చాలా విశిష్టమైన పవిత్రమైన రోజు ఈ రోజున ప్రతి ఒక్కరు నది స్థానము ఆచరించి నది నందు కార్తీక దీపం వదలడం జరుగుతుంది. అలాగే పవిత్రమైన కార్తీక మాసంలో చాలామంది అయ్యప్ప ,శివ ఆంజనేయ స్వామి మాలలు ధరించడం జరిగింది ఇంత పవిత్రమైన మాసంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాటించడం జరుగుతుంది. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమి దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. ఆ పరమశివుని ఆశీస్సులు అమ్మవారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలు రైతులు, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అమ్మవారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడుద్దాం. హిందువులమని



గర్వంగా జీవిద్దాం.. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, ఆలయం కమిటీ డైరెక్టర్స్ రాధా రెడ్డి, చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ మురళి, ఆలయం కమిటీ ఈవో పురేందర్, నాయకులు నాగేంద్ర యాదవ్, శ్రీరాములు, రాముడు,రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన నాగర్ కర్నూల్ పట్టణం

- కారణాలపై విశ్లేషణ కరువు
- పెదవి విప్పని జిల్లా మున్సిపల్ అధికారులు
- స్పందించని ఎమ్మెల్యే, రాజకీయ నేతలు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సూర్య న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో మంగళవారం ఒకాసారిగా కురిసిన భారీ వర్షానికి పట్టణం ప్రధాన రోడ్లు, కాలనీల రోడ్డు జలమయమయ్యాయి. ద్విచక్ర వాహనాలు మునిగిపోగా కార్లు వాన నీటిలో వాటంత అవే పడవలా కదిలిపోయాయి. రాకపోకలకు సైతం అంతరాయం ఏర్పడింది. బుధవారం మధ్యాహ్నం కురిసిన కొద్దిసేపటి వర్షానికి కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి పునరావృతమైంది.

అయితే మంగళవారం పరిస్థితి దారుణంగా ఉండటంతో మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమే. కానీ వర్షం దాటికి పట్టణ ప్రజల జనజీవనం స్తంభించిన విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించిన తీరు విమర్శలకు దారితీస్తుంది. పట్టణంలో మునుపెన్నడి లేనివిధంగా రోడ్లు కాలనీలు జలమయమయ్యాయి. జనజీవనం స్తంభించిన విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారితీస్తుంది. నాగర్కర్నూల్ పట్టణంలో జలమయం కావడానికి కారణాలు ఏంటి? ఇందులో ప్రజల తప్పిదాలు ఏమైనా ఉంటే వాటిపట్ల హెచ్చరికలు జారీ చేయడం ప్రభుత్వం వైపు నుండి తీసుకునే చర్యలు, తీసుకోబోయే చర్యల గురించి ఒక్క అధికారి గాని ఎమ్మెల్యే గాని పెదవి విపకపోవడం పట్ల ప్రజల నుండి విమర్శలు వెళ్ళువెతుతున్నాయి. నిన్నటి జలమయ్య దృశ్యాలకు ప్రజలతోపాటు అధికారులు నేతల వైఫల్యం కూడా ఉందన్న సామాన్యుల భావన. ఎందుకంటే పట్టణంలో కొత్తగా రోడ్లు వేసిన



తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తర్వాత గతంలో ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేయడంలో మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైంది. దీనికి తోడు ప్రజలు తమ ఇళ్ళ ముందు మురుగు కాలువలను కప్పివేసు చేసుకున్న నిర్మాణాల పట్ల ఉదాసీనత కూడా కొంత కారణం అంటున్నారు. నాలాలు కబ్జా గురించి పట్టించుకునే దిక్కు లేదన్న విషయం కూడా నిన్నటి సంఘటన స్పష్టం చేస్తుంది. వాతావరణ శాఖ వర్షపు హెచ్చరికలు దారి చేయగానే జిల్లా కలెక్టర్ ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలంటూ అట్టహాసంగా అధికారుల కు హెచ్చరికలు జారీ చేస్తారు. మరి నాగర్కర్నూల్ ఇంతలా జలామయమైన దానిపై ఏం విశ్లేషించారు అన్నది బ్రహ్మ రహస్యంగానే మిగిలిపోయింది. పట్టణంలో మున్సిపాలిటీ అధికారులు ఇతర జిల్లా అధికారులు ఎమ్మెల్యే ఈ విషయంలో ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ఎందుకు వ్యవహరించడం లేదన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ప్రజల తప్పుల కన్నా అధికారులు నేతల తప్పులు ఏమైనా ఉన్నాయా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. అలా కాకపోతే వీరు పెదవిపి ప్రజల్ని ఎందుకు అప్రమత్తం చేయడం లేదన్నది కూడా ప్రశ్నార్ధకంగా మారింది.

## ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- నూతన ఇందిరమ్మ ఇండ్లను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**జడ్చర్ల రూరల్ ,సూర్య న్యూస్:** ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడం ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను బుధవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారి



తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు గౌరవప్రదమైన నివాసం లభిస్తోందనీ తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రతి అర్హత గల కుటుంబం కు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగేలా కృషి చేస్తాం” అన్నారు. తరువాత ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ పేదల సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యం తో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు.లబ్ధిదారులు మంజూరు చేసిన ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని,ప్రభుత్వం సూచించిన డిజైన్ ప్రకారం నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
6 నవంబరు 2025

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి ఉత్సవాలు



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం కార్తీక్ పౌర్ణమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు అశేషంగా తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని దివ్య అనుగ్రహంతో పాటిమీది సంధ్య ,బలరాం దంపతులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించి దర్శించుకున్నారు. అదేవిధంగా జగదేవి,డాక్టర్ సురేష్ కుమార్ దంపతులు భక్తి భావంతో అన్నప్రసాద కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఆనంతరం సాయంత్రం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో కిష్టయ్య చారి ,పూజారి రాకేష్ ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, కోశాధికారి కే కృష్ణయ్య, కార్యదర్శి భరత్ కుమార్ ,గ్రామ పెద్దలు ఆనంద్ గౌడ్, ముష్టి వెంకటయ్య, చెన్నప్ప ,చాకలి లింగప్ప, కడే చూర్ తిమ్మయ్య.,సుదర్శన్ రెడ్డి, కోమటి వాబయ్య , దాసరి వాబయ్య, బొంబాయి మురళి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ రైల్వే స్టేషన్ ను పరిశీలించిన గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్





**కృష్ణ సూర్య న్యూస్ :** కృష్ణ రైల్వే స్టేషన్ ను గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ చంద్ర ఏస్ గుప్తా బుధువారం పరిసరాలను ఆకస్మికంగా పరిశీలించి అధికారులతో మాట్లాడారు. రాబోయే 2027 సంవత్సరం లో వచ్చే కృష్ణ పుష్కరాలు పురస్కరించుకొని కృష్ణ మండలం కేంద్రములోని కృష్ణ రైల్వే స్టేషన్ను అదునాథనా నిర్మాణం పనులు, ప్రయాణికులు దృష్టిలో పెట్టుకుని నిర్మాణం పనులను అధికారులకు సూచనలు చేశారు. అదేవిదంగా రైల్వే సిబ్బంది అవసరం ఉన్నా భవనాలు, రైళ్లకు అవసరం వాటరింగ్ నీటి ట్యాంకు, ప్రయాణికులు తాగునిటీ సౌకర్యం, బ్రిటిష్ పరిపాలన లో ఉన్నా రైల్వే స్టేషన్ పూర్తిగా తొలగించి నూతన రైల్వే స్టేషన్, ప్రయాణికులు అవసరం ఉన్నా ఎక్స్ లెటర్, లెఫ్ట్, తదితరులు నిర్మాణం పనులు సూచనలు చేశారు. ప్రస్తుతం పాత భవనాలు పరిసరాలను పరిశీలించి, రైల్వే ప్రాంగణంలో సందర్శించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ వెంట ఏ డి ఆర్ ఎం, ఆర్ డబ్ల్యూ, పి డబ్లు, ఇంజీనియర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలోని ఈశ్వర్ మందిరంతో పాటు మండల పరిధిలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం వేకువ జాము నుంచే భక్తులు పెద్దఎత్తున హాజరై రుద్రాభిషేకాలు, విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. కార్తీక దీపాలు వెలిగించి, నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగినదిగా పరిగణించబడుతుంది. ఈ మాసంలో దీపారాధన, పూజలు చేయడం ద్వారా పాపపున్యాలు నశించి, శివకృప లభిస్తుందని శాస్త్రోక్తంగా చెబుతారు. శివుడు, విష్ణువు ఇద్దరికీ ఈ మాసం ప్రీతికరమని పండితులు పేర్కొన్నారు. పౌర్ణమి సందర్భంగా ఆలయాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. భక్తుల భజన, శివనామస్మరణలతో శివాలయాలు పవిత్రతను సంతరించుకున్నాయి. స్థానిక భవాని మందిరం సహా అనేక దేవాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు ఘనంగా పాల్గొన్నారు.

## సిఏ పూర్తి చేసిన సంతోష్‌కు సన్మానం



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి చెందిన సంతోష్ సిఏ (చార్టర్డ్ అకౌంటెంట్) పరీక్షలో విజయవంతమయ్యారు. మద్దూరు పట్టణ కేంద్రానికి చెందిన గీతాంజలి పాఠశాలలో 2017 - 18 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశారు. ఈ సాధనతో ఆయన కుటుంబానికి, స్నేహితులకు, అలాగే మా ప్రాంత యువతకు ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, వీరేష్ గౌడ్ , శ్రీనివాస్, గీతాంజలి పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటయ్య, మహేష్, కలిసి సంతోష్ కి ఘన సన్మానం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు పాల్గొని సంతోష్ కు శాలువా కప్పి, పూలదండతో సత్కరించారు. వారు మాట్లాడుతూ, "సంతోష్ కృషి, పట్టుదల ప్రతి విద్యార్థికి ఆదర్శం. సిఏ వంటి కఠినమైన పరీక్షలో విజయవంతం కావడం ఆయన క్రమశిక్షణకు నిదర్శనం" అని అభినందించారు.సంతోష్ తన ప్రసంగంలో, "నా విజయానికి కుటుంబం, గురువులు, స్నేహితుల ప్రోత్సాహం ముఖ్య కారణం, మన కష్టానికి ఫలితం తప్పక వస్తుంది. ప్రతి యువకుడు లక్ష్యాన్ని నిర్ణయించి దిశగా కృషి చేయాలి" అని అన్నారు.

## మంత్రి చేతుల మీదగా ఎల్ఓసి అందజేత..... లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత.....





**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండలం పాత చెడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురు నరసప్ప కి 500000/ ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి నియామక పత్రాన్ని వారి కుమారునికి తెలంగాణ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదగా అందజేయడం జరిగింది. అదేవిధంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లబ్ధిదారునికి అందజేయడం జరిగింది. నర్వ మండల పరిధిలోని కల్వాల్ గ్రామానికి చెందిన ఖాజా హుస్సేన్ లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కల్వాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా లబ్ధిదారుడైన ఖాజా హుస్సేన్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు కార్తీక పౌర్ణమి శోభ.. ఉదయాన్నే పోటెత్తిన భక్తులు





కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని రాజోలి మండల కేంద్రంలో తుంగభద్ర నది లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. భక్తులు నదీలో పుణ్య స్నానాలాచరించి కార్తీకదీపాలు వెలిగించి నదిలోకి వదులారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీభ్రమరాంబ సమేత అడివేశ్వర స్వామీ దేవాలయం లో ఉదయాన్నే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంకాలం మహిళలు కార్తిక దీపాలు వెలిగించి స్వామివారి పూజించారు.

## మద్దూరు మండల కేంద్రంలో జనసేన పార్టీలో చేరికలు - డాక్టర్ మణికంఠ గౌడ్



**మద్దూరు సూర్య న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ చేరికలు నిర్వహించడం జరిందింది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పార్టీలో వివిధ గ్రామాలకు చెందిన యువకులు జనసేన పార్టీ కోసం తమవంతుగా కూడా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని కొంత మంది జనసేన పార్టీలో యువకులుచేరడం జరిగిందన్నారు. డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రజా సమస్యల కోసం ప్రశ్నించడం కోసం ఎంత దూరమైన వస్తాం అని చెప్పారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మక్తల్ నియోజవర్గ ముఖ్య నాయకులు గౌడి బాల్ రెడ్డి, శివ ప్రసాద్, భీమేష్ ముదిరాజ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్‌లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా ఆధ్యాత్మిక శోభతో భవాని ఆలయం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఊట్కూర్ మండల కేంద్రంలోని స్థానిక భవాని మందిరంలో బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు. దీపారాధన వేడుకలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షులు చౌదరి అశోక్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా చంద్రప్రకాశ్ చౌదరి, ఎస్ఎస్‌కే సమాజ్ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా భవాని ఆలయంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో అత్యంత పుణ్యమాసంగా భావించబడుతుంది. ఈ మాసంలో దీపారాధన, రుద్రాభిషేకం, ముఖ్యంగా కార్తీక పౌర్ణమి నాడు దీపదానం, ఉపవాసం, జపం, హోమం చేయడం శుభప్రదమని పేర్కొన్నారు. భక్తుల భజనలు, దీపాల వెలుగులతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.

## ఊరగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి గుడికి దారి కల్పించాలి 100 ఏండ్ల బాటకు అడ్డంగా రాళ్లు రాళ్లకు బైక్ తగిలి రమేష్ కు తీవ్రగాయాలు



**మదనాపురం సూర్య:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయపల్లి గ్రామం ఊరగట్టు శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వెళ్లే రైతుల దారి(బాట)గత కొన్ని నెలలుగా అడ్డంగా రాళ్లు వేయడంతో మేస్త్రి రమేష్ ప్రమాదవశాత్తు బైక్ పై వెళ్తుండగా జారిపరడంతో తీవ్రంగా గాయాలు అయింది. బైక్ తనపై పడడంతో ప్రాణాపాయంతో భారీగా కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు కాపాడారు. దారికి రాళ్లు అడ్డవేసి ప్రమాదానికి కారకులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు రమేష్ కోరారు. బైకు డ్యామేజ్ అయింది. 100 ఏండ్ల బాట సమస్య పరిష్కరించాలని దేవరకద్ర ఎమ్మెల్యే కు,వనపర్తి కలెక్టర్ కు తహసీల్దార్ కు స్థానిక నాయకులు,స్థానిక రైతులు వినతి పత్రాలు అందజేశామని ఆందోళన వ్యక్తం చేశారు.కావున దారికి రాళుఅడ్డం వేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## శానాయిపల్లి లో సామూహిక వ్రతాలు



**రేవల్లి సూర్య న్యూస్ :** కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం శానాయిపల్లి గ్రామ హనుమాన్ దేవాలయం లో సామూహిక వ్రతాలు చేయడం జరిగింది. గ్రామస్తులందరు ఎంతో ఉత్సహంగా ఓం నమశ్శివాయ అంటూ పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరికి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని సత్యనారాయణ స్వామి ప్రార్తించడం జరిగింది. ఈ సామూహిక వ్రతాలు కార్యక్రమంలో రేవల్లి మాజీ ఉప సర్పంచ్ మేకల సౌజన్య కృష్ణయ్య యాదవ్, శానాయిపల్లి మాజీ ఉప సర్పంచ్ పండుగ మధుసూదన్ రెడ్డి, మండ్ల రాధ ఆంజనేయులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పండుగ శ్రీనివాస్ రెడ్డి, గ్రామపెద్దలు మండ్ల రాములు, దూరెడ్డి కరుణాకర్ రెడ్డి, పండుగ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**గోపాలపేట సూర్య :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నదని మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం మంచి స్పందన ఉన్నదని పేదలకు సన్నబియ్యం ఉపయోగపడుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది కానీ ఈ హామీల్లో సన్న బియ్యం పథకం లేదు పేదలకు సన్న బియ్యం అందజేయాలని ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శంకరయ్య మూడోళ్ల సాయిబాబు తదితరులున్నారు.

### చిన్నంబావి నూతన ఎస్సైగా ఏ నాగరాజు బాధ్యతలు



**చిన్నంబావి సూర్య న్యూస్:** చిన్నంబావి మండల నూతన ఎస్సైగా గురువారం ఏ.నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు నగరకర్నూల్ విఆర్ గా విధులు నిర్వహించారు. చిన్నంబావి ఎస్సైగా ఉన్న జగన్ మోహన్ వనపర్తి విఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఏ.నాగరాజు మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

9 న అవధూత స్వామి ఆరాధన ఉత్సవాలు

నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 9 నుంచి సద్గురు ఆవధూత నరసింహ స్వామి వారి ఆరాధన మహోత్సవాలు సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో ఈనెల 9వ తేది ఆదివారం రోజు 134వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మఠం కమిటి ఉపాధ్యక్షులు రామకృష్ణ కళ్యాణి తెలిపారు. ఈనెల 9వ తేదిన ఉదయం కాకడ హారతి,రుద్రాభిషేకం, పాదపూజ, గోపాల కాల, అఖండ ద్వీప ప్రజ్వలన, మహా అలంకారణ, మధ్యాహ్నం 12గంటలకు పల్లకి సేవా, అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు భక్తులు మహిళలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈకార్యక్రమం లో యోగి అచ్యుత ఆశ్రమ సాధకులు గోవర్ధన్ శారి మఠం కమిటీ సభ్యులు దేవదత్త డగె సంగనర్సింహులు కిరణ్ లాండ్గే కిరణ్ డగె అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

47

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం

నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం పెరగడం ద్వారా నేడు క్యాన్సర్ వంటి అతి భయంకరమైన రోగాల బారిన పడుతున్నారు. నిజ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించాలని సంకల్పంతో పతంజలి యోగ సమితి సభ్యులు వివిధ రకాలైన శుభకార్యాలకు వెళ్ళినప్పుడు సొంతంగా స్టీల్ ప్లేట్లు ఇంటి నుండి తీసుకొచ్చి భోజనం చేస్తూ చాలామందికి ఆదర్శంగా ఉంటున్నారు. ప్లాస్టిక్ నివారణ తగ్గిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని ఈ విధంగా ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా తగ్గించాలని పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు సురేష్ కుమార్ గారు తెలియజేశారు.

## ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం: హిమబిందు



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో బుధవారం ఎస్సై హిమబిందు,ఏ ఎస్సై మన్యపు రెడ్డి గ్రామస్తులకు సైబర్ నేరాల గురించి ,సీసీ కెమెరాలు గురించి అవగాహన సదస్సును ఏర్పరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ హిమబిందు మాట్లాడుతూ సైబర్ మోసాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని జాగ్రత్తలు పాటించాలని ఆమె అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి మేము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాము మీ ఫోన్ కి వచ్చిన ఓటీపీని చెప్పమని అడిగినట్లయితే వారిపై అనుమానంగా ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఆమె అన్నారు. ప్రతి గ్రామంలో కొందరి దాతలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. గ్రామాలలో సి సి కెమెరాలు ఉండటం వలన అసాంఘిక కార్యక్రమాలు జరగటానికి అవకాశం ఉండదని, నేరస్తులను పట్టుకోవడానికి ఎంతగానో సహాయపడతాయని, శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని ఎస్సై తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై హిమబిందుతోపాటుగా వారి సిబ్బంది, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, అక్కల రామన్ గౌడ్, జి బాలబ్రహ్మం, కిరణ్,బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులను ఎక్కించుకోవడానికి ప్రతి స్టేజి వద్ద బస్సులు తప్పనిసరిగా ఆగాలి

**- జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతకు బిఆర్ఎస్వి వినతిపత్రం**



**ఐజ సూర్య న్యూస్ :** బస్ స్టేజీల వద్ద ఉన్న విద్యార్థులను ఎక్కించుకోవడానికి ఆర్టీసీ బస్సులను తప్పనిసరిగా నిలుపుదల చేయాలని బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపోలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిపో మేనేజర్ సునీత కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో బస్ స్టేజీల దగ్గర విద్యార్థులు ఉన్నప్పుడు ఖచ్చితంగా బస్సును ఆపాలని, కొంతమంది డ్రైవర్లు, కండక్టర్లు విద్యార్థులను చూడగానే బస్సులను ఆపకుండా ముందుకు వెళ్లిపోతున్నారని ఆయన తెలిపారు.తాజాగా పర్తిపురం స్టేజ్ దగ్గర బస్సు ఆపకపోవడం వల్ల విద్యార్థులు రాస్తారోకో చేయాల్సి వచ్చిందని, ఇటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఐజ మండల కేంద్రం నుండి సాయంత్రం వేళలో 4:30 గంటలకు ఐజ టు బల్గేరుకు విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు నడపాలని కోరారు.జిల్లాలోని ప్రతి జూనియర్ కాలేజీల దగ్గర కూడా బస్సులను కచ్చితంగా నిలుపుదల చేయాలని, ప్రతి గ్రామానికి కూడా బస్సు సమయానికి పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు నరసింహులు, రఘు, చిన్న, రంగస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదం హృదయ విధారకం

**బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప**



**కృష్ణ సూర్య న్యూస్ :** చేవెళ్ల లో ఇటీవల జరిగిన బస్సు, కంకర టిప్పర్ ప్రమాదం చాలా విచారకరం అని ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణికులు అర్ధనాదాల హృదయ విధారకమని బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు మాట్లాడుతూ కంకర రాలల్లో ఇరుక్కు పోయి శ్వాస ఆడక కొందరు బస్సు సీట్ల మధ్యలో మహిళలు, చిన్నారులు అర్ధన్తరంగా వారి ప్రాణాలు పోవడం చాలా బాధాకరం. అన్నారు. ప్రభుత్వం గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలి అని అన్నారు. మనసు చలించిపోయే ఇలాంటి ఘటనలు చాలా జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం విచారకరం. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కఠిన తరమైన నిబంధనలను విదిస్తూ అన్ని రకాల అనుమతులు ఉంటేనే తప్ప ప్రయివేట్ బస్సు లను, వాణిజ్య వ్యాపార వాహనాలను రోడ్డు పైకి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ఆదికారులు చేతి వాటం ప్రదర్శిస్తూ చూసి చూడకుండా ఉంటే ఇలాటి దుర్ఘటనలకు బాధ్యత వహించాల్సి.వస్తుంది. కాబట్టి ప్రభుత్వం, అధికారులు ప్రజా ప్రతినిధులు భాద్యతగా వ్యవహారించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## సొమ్ము ఒకరిది, సోకు మరొకరిది : కేంద్ర పథకాలను కాంగ్రెస్ తనవిగా చెప్పుకుంటోంది - బీజేపీ



**ఐజ సూర్య న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి పల్లెకు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ పథకాలేనని, వాటిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని అయిజ మండల బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ విమర్శించారు. ఈరోజు (నవంబర్ 5, 2025) అయిజ మండలం ఎక్లాస్‌పురం గ్రామంలో 'గడపగడపకు బీజేపీ' కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈరోజు గ్రామాలలో వేస్తున్న సీసీ రోడ్లు, ప్రతినెల అందిస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ, అంగన్వాడీ సెంటర్లకు పౌష్టికాహారం, గ్రామాలలో వీధి బల్బులు, రైతు వేదికలు, జలశక్తి కేంద్రాలు, మరియు సబ్సిడీ రూపంలో రైతులకు పంటలకు కావలసిన డీఏపీ, యూరియా వంటివి అతి తక్కువ ధరలకు అందిస్తున్నది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు.సొమ్ము ఒకరిది, సోకు మరొకరిది అన్న చందంగా, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఈ పథకాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ పథకాలే అని చెప్పి ప్రజలను మోసం చేస్తోందని గోపాలకృష్ణ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, చెప్పిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెలను పూర్తిగా విస్మరించిందని, రెండు సంవత్సరాలు కావస్తున్నా గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వలన అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆయన తెలిపారు. గ్రామాల ప్రజల గోడు ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వినపడదా, కనపడదా? అని ఆయన ప్రశ్నించారు.గ్రామాలలో ఎలాంటి సమస్య వచ్చినా సర్పంచులు ఉంటే సమస్యను పరిష్కరించుకునేవారు, కానీ ఇప్పుడు ప్రజలకు దిక్కు లేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని, స్థానిక ఎన్నికలలో బీజేపీ కాషాయం జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో ప్రజలు ముక్తకంఠంతో రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం కచ్చితంగా వస్తుందని తెలియజేశారని గోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శివన్న, బోయ రామకృష్ణ, శంకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
6 నవంబరు 2025

## నేడు పేటలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 6న గురువారం మధ్యాహ్నం గం 1:00లకు ఎస్.ఆర్ .గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించబడుతుందనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పూజారులు, పాస్టర్స్, ఖ్వాజీలు జిల్లా లోని ఫంక్షన్ హాల్ యజమానులు. టెంట్ హౌస్ యజమానులు. సౌండ్ సిస్టమ్స్ మరియు డీజే నిర్వాహకులు క్యాటరింగ్ యజమానులు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఫోటో , వీడియో గ్రాఫర్లు అందరు తప్పక పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

## బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా వెంకటేష్ గౌడ్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా మహబూబ్ నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్ గ్రామానికి చెందిన పాలమూరు వెంకటేష్ గౌడ్ ను నియమించినట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ,ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యువతను బీసీ వాదం వైపు, రాజకీయ చైతన్య కార్యక్రమాలతో బీసీ ల రాజ్యాధికారం కొరకు ముందు ఉండి పోరాడాలని, భవిష్యత్తు రాజకీయాలలో యువకుల పాత్ర గురించి కార్యక్రమాలు నిర్వహించి ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ సి.దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నివాళులు



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్:** పాన్ గల్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి యొక్క కుమారుడు మధు కుమార్ రెడ్డి హార్ట్ ఎటాక్ తో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి మాదాపూర్ గ్రామం లో పుచ్చల మధు కుమార్ రెడ్డి పార్థిహ దేహానికి పూల మాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మధుకుమార్ రెడ్డి మరణం చాలా బాధాకరం అని వారి కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నల్లమల అటవీ ప్రాంతంలో భారీ వర్షం.



**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వటపర్లపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి దాదాపు గంటన్నర పాటు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కురవడంతో వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు మూడు నెలల పాటు వర్షం కురవడంతో రైతులు, దారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

## అచ్చంపేట శివ సాయి నగర్ లో కార్డెన్ సర్చ్.

### సరైన పత్రాలు లేని వాహనాల స్వాధీనం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శివ సాయినగర్ లో బుధవారం తెల్లవారుజామున అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ మరియు సిఐ నాగరాజులో గార్డెన్ సర్చ్ నిర్వహించారు. అందులో భాగంగా పత్రాలు సరిగా లేని 65 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, ఒక టాటా ఏసీ బొలెరో, వాహనం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులకు సైబర్ ఆన్లైన్ మోసాలు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. పట్టణ శివారులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న దాబాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్, నాగరాజు లు తెలిపారు.

## చిన్నకొత్తపల్లిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.

**- భక్తి పరవశంలో నయన మనోహర శోభితంగా ఊరేగింపు కార్యక్రమం**



పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్: కార్తీక పౌర్ణమి సందర్భంగా చిన్నకొత్తపల్లి గ్రామం భక్తి భావంతో మార్మోగింది. ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించడంతో గ్రామమంతా వెలుగుల మయమై ఆధ్యాత్మిక కాంతిని సంతరించుకుంది. ఈ సందర్భంగా గ్రామంలో అభయాంజనేయ స్వామి, మద్దిమడుగు పబ్బతాంజనేయ స్వామి, మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొని వైభవంగా ఊరోగింపు కార్యక్రమం నిర్వహించారు. స్వాములు కట్టుకున్న మాలలు, భజన మండలీల నినాదాలు, భక్తుల హారతులతో వాతావరణం భక్తిమయంగా మారింది. ఉదయం నుంచే గ్రామస్తులు, భక్తులు చేరి స్వామి దర్శనం చేసుకున్నారు. పల్లె పెద్దలు, యువకులు, మహిళలు కలిసి హారతులు అందిస్తూ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఊరేగింపు శోభాయాత్ర కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. గ్రామ వీధులన్నీ దీపాలతో, పూలతో అలంకరించబడి పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల హారతులు, శంఖ నాదాలతో వాతావరణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. స్థానిక భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున జరిగే ఈ ఊరోగింపు మా గ్రామానికి ప్రత్యేక సంప్రదాయం. ఈసారి స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో వేడుక మరింత ఘనత సంతరించుకుంది అని తెలిపారు. గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్వాములు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## లోపించిన పారిశుధ్యం

**- శ్రీనగర్ కాలనీల్లో రోడ్లపై పారుతున్న మురుగు**

**- మురుగు కాల్వల నిర్మాణానికి చొరవ చూపని అధికారులు**





**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామంలోని శ్రీనగర్ కాలనీల్లో పారిశుధ్యం లోపించింది. కాలనీలలో చాలా చోట్ల మురుగు నీరు రోడ్లపై పారుతూ దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో వివిధ రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య పనులు,మురుగు కాల్వల నిర్మాణం,చేపట్టాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో ఇళ్ల నుంచి వస్తున్న మురుగునీరు కొల్లూర్-నవాబుపేట ప్రధాన రహదారిపై పారుతోంది. కాలనీల్లో కూడా చాలా చోట్ల మురుగు కాల్వలు లేక మురుగు నీరు ఇండ్ల మధ్య పారుతుంది. కాలనీల్లో అంతర్గత రోడ్లు కూడా సీసీకి నోచుకోక కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు కాలువల నిర్మాణం చేపట్టి ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## నేడు పాలమూరు యూనివర్సిటీకి మందకృష్ణ మాదిగ రాక

**- సందే కార్తీక్ మాదిగ**

**- ఎం ఈ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన అనాగరికమైన దాటిన ఖండిస్తూ ఈ నెల 17న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీల మరియు సంక్షేమ హాస్టల్స్ కు సంబంధించిన మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులతో ఈరోజు పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్రస్థాయి సమావేశం ఉంటుందని ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్ మాదిగ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివ మాదిగతో కలిసి యూనివర్సిటీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భారత దేశంలో దళితులపై ఎక్కడ దాడి జరిగినా కూడా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ముందుండి పోరాడుతుందని భారత రాజ్యాంగానికి రక్షణగా ఉన్నటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీదనే కాలి బూటు తో దాడి చేయడం అనేది చాలా హేయమైన చర్య అని ఇది ముమ్మాటికి రాజ్యాంగం మీద మరియు హక్కుల మీద దాడిగానే చూస్తున్నామని సందేకార్తీక్ మాదిగ ఆరోపించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాదులు మరియు భారత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కులం పేరుతో మతం పేరుతో విశ్వాసాల పేరుతో దళితులపై దాడులు చేసి వారిని అస్థిరపరచాలని చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమలాకర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాదిగ, నాగేంద్ర మాదిగ, రమేష్ మాదిగ, పండు మాదిగ, నాగరాజు మాదిగ, సురేష్, తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తే సహించేది లేదు

**- జీవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్**




**పాలమూరు సూర్య న్యూస్:** లంబాడీలను ఎస్టీ జాబితాల నుండి తొలగిస్తే సహించేది లేదని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో హలో విద్యార్థి – చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను యూనివర్సిటీలోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కుట్రలు,కుతంత్రాలను లంబాడి విద్యార్థి యువజన మేధావులు తిప్పి కొట్టాలన్నారు. లంబాడి, గిరిజన జాతిపై అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు లను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కుట్ర వెనుక ఉన్న మంత్రులు సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల అణిచివేత, గిరిజన సమస్యలపై,దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఏఐసీసీ కాంగ్రెస్ హెడ్ క్వార్టర్ ముందు ఈనెల 8న నిరసన ధర్నా చేపట్టాలని నిర్ణయించామన్నారు. గిరిజన లంబాడి జాతిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యత జాతిలో ఉన్న ప్రతి గిరిజన లంబాడి రాజకీయ ప్రజాప్రతినిధులతో పాటు,ఉద్యోగ సంఘాలు, ప్రతి గిరిజన లంబాడ మేధావులపై ఉందన్నారు. నేడు మౌనం పాటిస్తే తల్లి ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్ళమవుతామని, పోరాట తిరుగు బాటు తోనే జాతిపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టగలమని తెలిపారు. సేవాలాల్ వారసులుగా నిరూపించుకుందామని కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు రాము,భరత్,దోమ వెంకటేష్, మహేష్,హనుమంతు పాల్గొన్నారు.

## కోస్గిలో హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రాయల్స్..



**కోస్గి సూర్య న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ కోస్గి ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ నర్సింహ తెలిపారు. బుధవారం నిర్వహించిన సెలక్షన్ రాయల్స్ కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంబించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను శారీరక వికాసానికి దోహదం చేస్తాయని, వ్యక్తిగత పరిచయాలు ఏర్పడతాయని అన్నారు. ట్రాయల్స్ లో పాల్గొనే క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో జిల్లా జట్టులోకి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజ్జు రాములు, మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ సాయినాథ్, రామకృష్ణారెడ్డి, ఊసురవి, హ్యాండ్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జియావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



**అమరచింత, సూర్య న్యూస్:** కార్తీక పౌర్ణమి మహెూత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అమరచింత మండలంలో భక్తులు భక్తిశ్రద్ధలతో శివాలయాలలో ప్రత్యేక పూజలను చేశారు. అమరచింత మున్సిపాలిటీలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయం, శివాలయం, శివ చౌడేశ్వరి ఆలయం, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయాలలో మహిళా భక్తులు ఆరోజు వేకువ జాముననే ఆలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలను చేసి కార్తిక దీపాలను వెలిగించారు. అదేవిధంగా శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలీలు శివునికి అభిషేకం, పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహాహారతి శివనామస్మరణంతో పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన ప్రసాదం కావించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పారుపల్లి సత్తన్న, జన్ను నాగరాజు, కొంగరి భాస్కర్, బండారి శ్రీకాంత్, బావుండ్ల గోపి, తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే జూబ్లీహిల్స్ లో అభివృద్ధి నోచుకోలేదు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** గత పాలకుల నిర్లక్ష్యం వల్లే జూబ్లీహిల్స్ లో అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి కుటుంబానికి న్యాయం చేసే విధంగా ముందుకు వెళుతుందని ఓటర్లకు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ - జూబ్లీహిల్స్ లో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, తిరుపతి రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ద్యారపోగు వెంకటేష్, మన్నెంకొండ, అజారుద్దీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్ పి అద్వర్యంలో ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గురు నానక్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వేదాంత స్కూల్లో గురు నానక్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ మాట్లాడుతూ1949 సంవత్సరం లో పాకిస్తాన్లోని పంజాబ్ ప్రాంతంలో జన్మించారు, ఓంకారం లా ఈశ్వరుడు ఒక్కడే, భగవంతుడు సర్వత్ర ఉన్నాడు, మనందరికీ ఆయనే తండ్రి, సమాజంలో మహిళలను గౌరవించాలి, స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమే ఇంకా ఎన్నో గురు నానక్ గారి ఆశయాలను సమాజంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ సమావేశం నగర అధ్యక్షులు మురళి కార్యదర్శి కడదాసు ప్రవీణ్, రవి గౌడ్, సందీప్, వెంకటేష్, ఆకాష్, కృష్ణ, రాజశేఖర్, మరియు స్కూల్ కరస్పాండెంట్స్ పాల్గొనడం జరిగింది.

# కార్తీక దీపాల కాంతులలో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం







**మల్దకల్ సూర్య న్యూస్:** ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీకదీప కాంతులతో వెలిగిపోయింది. అలాగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపల్లి గ్రామానికి చెందిన ఎం నరసింహులు దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**స్వామివారికి వెండి వితరణ :** శ్రీ తిమ్మప్ప స్వామి... దేవాలయంలో దేవత మూర్తులకు వెండి తొడుగులు చేయించడానికిగాను 108 కిలోల వెండి సేకరణలో శనివారం మల్దకల్ గ్రామానికి చెందిన మడ్డి బాయ్ నరసింహులు సోమేశ్వరమ్మ కుమారులు తిరుమలేష్ గౌడ్ వీరేష్ గౌడ్ 500 గ్రాముల వెండిని ఈవో సత్య చంద్రారెడ్డి అర్చకులకు అందజేశారు. అనంతరం పూజలు నిర్వహించి వెండిని స్వీకరించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పలువురు అన్నదానంలో పాల్గొన్నారు.

**దేవాలయం సందర్శించిన న్యాయమూర్తి :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమా పూజిత దంపతుల సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వాహకులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు మధుసూదనాచారి వీరేంద్ర దాస్ రమేష్ చారి రవి భక్తులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు 365 వత్తుల దీపంతో ఏడాది పుణ్యం!



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలో సాంబట్లతోటలో వృద్ధ మల్లికార్జున స్వామి శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గువ్వలపల్లి కొండన్న ఉమదేవి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పాలాభిషేకం చేస్తూ పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో 365 వత్తుల దీపం వెలిగించడం వల్ల ఏడాది పొడవునా దీపారాధన చేసినంత పుణ్యం లభిస్తుందని ఆలయ అర్చకులు పటేల్ నరసింహులు చెబుతున్నారు. ఈ దీపాన్ని సంవత్సర దీపం అని కూడా అంటారు. ఇది జ్ఞానానికి లక్ష్మీ కటాక్షానికి పాప నివారణకు మోక్ష ప్రాప్తికి దోహదపడుతుందని విశ్వసిస్తారు. ఉద్యోగ వ్యాపార రీత్యా ప్రతిరోజూ దీపం వెలిగించలేని వారికి ఇది అనుకూలమైనది. పౌర్ణమి నాడు శివకేశవుల నామాలను జపిస్తూ, ఆవు నెయ్యి, నువ్వుల నూనెతో ఈ దీపాన్ని వెలిగిస్తారు అని తెలిపారు. ఈ ఆలయంలో 16 సంవత్సరాల నుండి ప్రతి కార్తీక మాసంలో 2116 దీపాలు వెలిగిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం ప్రగతికి ప్రమాదకరం




**సూర్య, వనపర్తి ప్రతినిధి :** దేశంలో మతోన్మాదం పెరగటం దేశ ప్రగతికి ఆటంకమని వామపక్ష ప్రజాసంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో కవిజనజ్వాల రాధాకృష్ణ రచించిన 'జనజ్వాల మహా కవిత్వం'పుస్తకాన్ని భారత విప్లవోద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా ప్రోగ్రెస్ డెమోక్రటిక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జనజ్వాల రాధాకృష్ణ, డా. భగవంతు, కొంకల నారాయణ, గణేష్, కేశవులు, వెంకటేష్, మోష తదితరులు మాట్లాడుతూ.. పాలకులు దేశంలో మతాన్ని పెంచిపోషిస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల్లో మతాన్ని ఎక్కించి సమస్యలపై పోరాడకుండాపక్క దారి పట్టిస్తున్నారు. వామపక్ష భావజాలమే దేశంలో ఉండే 90% మంది పేదలు ఎస్సీ,ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు. పార్టీలకతీతంగా వామపక్ష భావజాలం గల వారందరూ ఐక్యమై పోరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా చైతన్యానికి ప్రతిబంధకంగా పరిణమించే మతం కులం జాతి వివక్షతను ఎదుర్కోవలసిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ఐక్యమైపోనాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాహక్కులను వామపక్షాలు మాత్రమే కాపాడగలవన్నారు. వాపక్షవాదులందరూ సంఘటితం కావలసిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. శ్రీరామ్, గోపాలకృష్ణ శ్రీహరి రవిచంద్ర సంఘ రక్షిత కుతుబ్ అరవిందు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు లేక పస్తువులు...

**ఉండవెల్లి సూర్య న్యూస్ :** చాలీచాలక జీతాలు ఉన్న సకాలానికి రాకపోవడంతో కుటుంబాలు ఉద్యోగస్తులు పస్తువులు ఉండే పరిస్థితి ఏర్పడింది. వివరాల్లో ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగస్తులు నియమించింది. వారికి ఐదు నెలల నుంచి జీతాలు లేక కుటుంబాలు పోషణ భారంగా మారింది. విధుల నిర్వహణలో వస్తువు నుండి విధులు నిర్వహించే పరిస్థితి ఏర్పడిందని ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తపరిచారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో డేటా ఎంట్రింగ్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఉద్యోగస్తులకు పండుగలు వచ్చిన అప్పులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది దసరా దీపావళి వంటి పండుగలు చేసుకొని పరిస్థితి ఆ కుటుంబాలకు లేకపోవడం దీన స్థితిగా ఏర్పడింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని సుమారు 50 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న జీతాల కోసం నిరీక్షణతో వేచి చూస్తున్నారు. పిల్లలు చదివించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో రాకపోకలకు రవాణా సౌకర్యానికి నోచుకోలేక తీవ్ర ఇబ్బందులతో ఉద్యోగరీత్యా పని చేసే పరిస్థితి ఏర్పడింది. రెగ్యులర్గా విధులకు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు తమ బాధను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు. ఔట్సోరింగ్ ఉద్యోగి సంపత్ మాట్లాడుతూ. విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న జీతాలు రానందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఐదు నెలల జీతాలు రాకపోవడంతో కుటుంబాలు రాకపోకలకు కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు.

## కేంద్రమంత్రి లలన్ సింగ్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి. బహుజన టీచర్స్ ఫెడరేషన్

**పాలమూరు సూర్య న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పేదలకు వేయనీయవద్దని పేదలను కించపరిచి భారత రాజ్యాంగాన్ని అగౌరపరచిన కేంద్రమంత్రి లలం సింగ్ పై చట్టరీత్య చర్య తీసుకుని మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బీ టిఎఫ్ ) జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి పరిచే ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు ఎవరు చేసినా కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ ప్రజలకు చట్టాలపై న్యాయస్థానాలపై దేశ రాష్ట్ర పాలనపై నమ్మకం కలిగేటట్లు చూసుకోవాల్సిన బాధ్యత రాజ్యాంగ పరిరక్ష కులుగా ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## శివ సాయి నగర్ లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన డి.ఎస్.పి శ్రీనివాస్





**అచ్చంపేట సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గారి ఆదేశాల మేరకు అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ అచ్చంపేటలో శివ సాయి నగర్ లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ని 70 మంది పోలీస్ సిబ్బంది తోటి నిర్వహించడం జరిగింది, ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లో 58 బైకులను 01 ఆటో, 01 కారు సీజ్ చేయడం జరిగిందని అచ్చంపేట డిఎస్పి గారు తెలిపారు, ఈ కార్యక్రమంలో అచ్చంపేట సిఐ నాగరాజు తో పాటు సబ్ డివిజన్లో ఉన్న ఎస్ఐలు అందరూ పాల్గొనడం జరిగింది, ఈ సీజ్ చేయబడిన బండ్ల యొక్క కాగితాలని పరిశీలించిన అనంతరం రిలీజ్ చేయడం జరుగుతుందని అచ్చంపేట డిఎస్పి గారు తెలిపారు, ఈ కార్యక్రమంలో అచ్చంపేట సిఐ నాగరాజు తో పాటు సబ్ డివిజన్లో ఉన్న ఎస్ఐలు అందరూ పాల్గొనడం జరిగింది.

## ప్రమాదకర గుంతను వెంటనే పూడ్చాలి మాజీఉపసర్పంచ్ సాయిబాబా



**చిన్న ముద్దనూరు సూర్య న్యూస్ :** మండలంలోని చిన్న ముద్దనూరు గ్రామంలో రోడ్డు పక్కన కాలనీలోని ప్రమాదకర నీటి గుంతను వెంటనే పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు, భారీ వర్షాల కారణంగా గుంత నీటితో నిండిపోవడంతో పలువురు ఇల్లవారికి రాకపోకలు చేయడానికి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, మాజీ ఉప సర్పంచ్ సాయిబాబ మాట్లాడుతూ సమస్యను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి గుంత యజమానులకు నోటీసులు జారీ చేయాలని చెప్పిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు, వృద్ధులు, పిల్లలు రాకపోకలు చేయడానికి నీటి గుంత ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు, అధికారులు స్పందించి వెంటనే నేటి గుంతను ( బావి ) పూడ్చివేసి రాకపోకల సమస్యను తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు, కొన్ని ఏళు ్లగా సమస్యతో అవస్థలు పడుతున్నట్టు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆలయాలలో కార్తిక దీపం వెలుగులు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండలంలో వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో బుధవారం ఉదయం, రాత్రి సమయాల్లో భక్తులు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని దీపారాధన ఉత్సవం నిర్వహించారు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలను వెలిగించారు, అదేవిధంగా కొంతమంది ప్రజలు తమ ఇంటి వద్ద పున్నమి నోములు, ప్రత్యేక పూజలు చేశారు, బాణాసంచా కాల్చారు, ఆలయాల వద్ద మహిళలు, చిన్నారులు, యువకులు కార్తిక పౌర్ణమి పూజలు భక్తి శ్రద్ధ లతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తి రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి.. హెచ్. నరసింహ





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** వర్షాల కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని సామాజిక కార్యకర్త హెచ్. నరసింహ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఆయన బుధవారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ, ఈ ఏడాది అధిక వర్షాల ప్రభావంతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిందని తెలిపారు. సాధారణంగా ఎకరాకు 10%-%12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన చోట, ప్రస్తుతం కేవలం ఐదు క్వింటాళ్లకే పరిమితమైందన్నారు. కేంద్ర ఆర్థిక, గుణాంక శాఖ డైరెక్టర్ నివేదికలో కూడా పత్తి దిగుబడి తగ్గినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. కొత్తగా అమలులోకి తీసుకొచ్చిన ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు నిబంధనను రద్దు చేసి, 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 20 శాతం తేమ ఉన్న పత్తిని సిసిఐ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులపై నిబంధనల పేరుతో భారాలు మోపవద్దని హెచ్చరించారు. దీక్షలో రైతులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నకొత్తపల్లిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.

**- భక్తి పరవశంలో నయన మనోహర శోభితంగా ఊరేగింపు కార్యక్రమం**


**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా చిన్నకొత్తపల్లి గ్రామం భక్తి భక్తి భావంతో మార్మోగింది. ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించడంతో గ్రామమంతా వెలుగుల మయమై ఆధ్యాత్మిక కాంతిని సంతరించుకుంది. ఈ సందర్భంగా గ్రామంలో అభయాంజనేయ స్వామి, మద్దిమడుగు పబ్బతాంజనేయ స్వామి, మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొని వైభవంగా ఊరోగింపు కార్యక్రమం నిర్వహించారు. స్వాములు కట్టుకున్న మాలలు, భజన మండలీల నినాదాలు, భక్తుల హారతులతో వాతావరణం భక్తిమయంగా మారింది. ఉదయం నుంచే గ్రామస్తులు, భక్తులు సమూహాలుగా చేరి స్వామి దర్శనం చేసుకున్నారు. పల్లె పెద్దలు, యువకులు, మహిళలు కలిసి హారతులు అందిస్తూ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఊరేగింపు శోభాయాత్ర కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. గ్రామ వీధులన్నీ దీపాలతో, పూలతో అలంకరించబడి పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల హారతులు, శంఖ నాదాలతో వాతావరణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. స్థానిక భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున జరిగే ఈ ఊరోగింపు మా గ్రామానికి ప్రత్యేక సంప్రదాయం. ఈసారి స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో వేడుక మరింత ఘనత సంతరించుకుంది అని తెలిపారు. గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్వాములు, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## నర్సరీలకే పరిమితమైన మొక్కలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేసేందుకు నర్సరీలలో మొక్కలను పెంచారు. కాగా మండల పరిధిలోని పల్లెగడ్డ నర్సరీలో పెంచిన మొక్కలు మాత్రం నేటికీ పంపిణీకి నోచుకోక నర్సరీకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మొక్కలను పంపిణీ చేసే అవసరం ఎంతైనా ఉంది.

## రామాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం





**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా టీచర్స్ కాలనీ రామాలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు .భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్నారు .కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా పూజా అనంతరం భక్తులకు ఆలయ పూజారి ప్రవీణ్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బింగిదొడ్డి వేణుగోపాల స్వామికి సంకాపురం రాముడు రూ. 33,600 విరాళం





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ మండలం బింగిదొడ్డి గ్రామంలోని శ్రీ కృష్ణ (వేణుగోపాల స్వామి) దేవాలయంలో విగ్రహానికి వెండి తొడుగు ఏర్పాటు చేసే కార్యక్రమంలో బుధవారం అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ కృష్ణ దేవాలయం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించిన సంకాపురం రాముడు , యాదవ్ కమిటీ సభ్యులతో కలిసి వెండి తొడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దైవ కార్యానికి తమ వంతు సహాయంగా రూ. 33,600/- (ముప్పై మూడు వేల ఆరు వందల రూపాయలు) విరాళాన్ని యాదవ్ కమిటీ సభ్యులకు అందజేశారు. సంకాపురం రాముడు దాతృత్వాన్ని, భాగస్వామ్యాన్ని కమిటీ సభ్యులు అభినందించారు. అనంతరం, యాదవ్ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం, దేవస్థానం కమిటీ వారు భక్తుల కోసం ఏర్పాటు చేసిన భోజన వితరణ కార్యక్రమాన్ని సంకాపురం రాముడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో బుదవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధిస్తూ వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ చైతన్య మాట్లాడుతూ... వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదు అని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ఎస్ఐ గారు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ గారు తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలనే ధ్యేయంతో పెద్దకొత్తపల్లి నాయకుల ప్రచారం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సాతాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు, ఇతర కార్యకర్తలతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి కృషి చేస్తున్నారు. ఓటర్ల వద్దకు వెళ్లినప్పుడల్లా వస్తున్న సానుకూల స్పందనను చూస్తే కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపు సాధించేందుకు పెద్దకొత్తపల్లి మండల నాయకులు సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రచారంలో కోల సత్యనారాయణ, జూపల్లి యువసేన నాయకులు ఆరేపల్లి అర్జున్ యాదవ్, వడ్డే సత్యం, పుట్టపాక కురుమయ్య, టి మల్లేష్, గంటి వెంకటేష్, బాలచందర్, చంద్రు నాయక్, పరమేష్, మాజీ సర్పంచ్ సత్యం, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో మారణాయుధాలతో ముగ్గురిపై దాడి..

**వివాహేతర సంబంధమే కారణం.. తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు.**
**ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు..**





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ లో వివాహేతర సంబంధంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై మారణాయుధాలతో దాడి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు వెల్దండ మండలం చెర్కూర్ కు చెందిన శిరీష ను కల్వకుర్తి మున్సిపాలిటీలోని సంజాపూర్ కు చెందిన గుర్రం మల్లేష్ తో గత రెండు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. వారికి ఓ కుమారుడు ఉన్నాడు. మల్లేష్ కు వివాహానికంటే ముందు నుంచి సిలార్ పల్లికి చెందిన ఓ యువతి తో అక్రమ సంబంధం కొనసాగుతున్నది. ఈ విషయం ఇంట్లో తెలిసి పలుమార్లు పెద్దల సమక్షంలో ఇరువురికి నచ్చ చెప్పారు. అయినా ఫలితం లేకుండా పోయింది. గత మూడు నెలల క్రితం సదరు యువతిని తీసుకొని మల్లేష్ వెళ్లిపోయాడు. భార్య శిరీష తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. మూడు నెలలైనా మల్లేష్ ఆచూకీ దొరకకపోవడంతో మంగళవారం శిరీష కుటుంబ సభ్యులు సంజాపూర్ కు వచ్చి మల్లేష్ తండ్రి జంగయ్య, తల్లి అలివేలు, తమ్ముడు పరమేష్ లతో మాట్లాడారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి శిరీష కుటుంబ సభ్యులు ఆగ్రహించి మారణాయుధాలతో జంగయ్య, అలివేలు, పరమేష్ లపై దాడికి పాల్పడ్డారు. దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు ముగ్గురిని చికిత్స కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల్లో ముగ్గురు వ్యక్తులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

## గాధిర్యాల్ లో కార్తిక పౌర్ణమి వేడుకలు.



**మహమ్మదాబాద్, సూర్య న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలలో కార్తిక పౌర్ణమి వేడుకల సందర్భంగా, భక్తులతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. ప్రత్యేకంగా గాధిర్యాల్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి దీపారాధనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వత్తుగుండ్లలో ఘనంగ సదర్ ఉత్సవాలు



**దామర గిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మొదటి సారిగా ఘనంగా సదర్ ఉత్సవాలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమిపురస్కరించుకొని గ్రామంలో కోలాహలం నెలకొంది. దీపావళి తర్వాత ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను యాదవ సోదరులు జరుపకునే గొప్ప పండుగ. యాదవ సోదరులుదున్నలను అందంగా అలంకరించి, డీజే పాటలకు అనుగుణంగా ఆడిస్తూ విన్యాసాలు చేయించారు. సంబురాల్లో దుమ్ము రేసే దున్నరాజు విన్యాసాలు అందరిని అలరించాయి. ఈ వేడుకలను చూడటానికి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు.

# కార్తీక పౌర్ణమి ఉదయాన్నే పోటెత్తిన భక్తులు

## కార్తీక పౌర్ణమి భక్తుల రద్దీతో ఆలయాలు




**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** గద్వాల పట్టణంలోని నదీ అగ్రహారం వద్ద కృష్ణానదీ పుష్కరఘాట్ భక్తుల రద్దీ అధికంగా ఉంది. భక్తులు నదీలో పుణ్య స్నానాలాచరించి కార్తీకదీపాలు వెలిగించి నదిలోకి వదులారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీచుపల్లి లోని ఆంజనేయస్వామి ఆలయాలలో వేకువ జాము నుంచే కృష్ణ నదిలో నది స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో కార్తిక దీపాలు వెలిగించి నదిలో వదిలిన భక్తులు. అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల పరిసరాలలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారికి అభిషేకాలు,అమ్మవారికి కుంకుమ అర్చనలు నిర్వహిస్తున్న భక్తులు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



**కేటి దొడ్డి సూర్య న్యూస్ :** కార్తీక మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో మహిళలు వారి నివాస గృహాల్లో బుధవారం తులసి మాతకు ప్రత్యేక పూజలు చేశారు తులసి మొక్కకు ప్రదక్షణ చేస్తే భూ ప్రదక్షణ చేసినంత పుణ్యమని భక్తుల ప్రగాఢ నమ్మకం తెలిపారు కార్తీక మాసం సందర్భంగా శివాలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసుల అవగాహన కార్యక్రమం



**ఉప్పునూతల, సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ఉప్పునూతల పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ం ప్రమాదాలకు ప్రధాన కారణాలైన నిర్లక్ష్యంగా వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలను నివారించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. అలాగే ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం, అంబులెన్స్ సేవలకు తెలియజేయడం, క్షతగాత్రులను "గోల్డెన్ అవర్"లో ఆసుపత్రికి తరలించడం ఎంతో కీలకమని సూచించారు. ఈ విధంగా సమయానికి స్పందిస్తే అనేక ప్రాణాలు రక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైవే పేట్రోలింగ్ సిబ్బంది, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత పాల్గొన్నారు.

## శక్తిపీఠంలో ఘనంగా కార్తీక పౌర్ణమి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** శక్తిపీఠం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘనంగా శివపార్వతుల కళ్యాణం, కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 07:00 గంటల నుండి శివపార్వతుల కళ్యాణం ప్రముఖ కృష్ణయాజుర్వేద స్మార్త పండితులైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావాసు అగ్నిహోత్రి పురోహిత్ చేతులమీదుగా వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా స్వామి శాంతానంద పురోహిత్ విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. తదుపరి 08:00 గంటల నుండి సామూహిక కార్తీకదీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు స్వామి వారు తీర్థ ప్రసాద ఫలావితరణ ఇచ్చి భక్తులందరికి ఆశీర్వచనం అందించారు. శక్తిపీఠం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ శివపార్వతుల దివ్య కృపతో ప్రతి భక్తుడు శాంతి సౌభాగ్యం సంతోషం పొందాలన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ ఆధ్వర్యంలో దేవాలయంలో మొట్టమొదటిసారిగా జ్వాలాతోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జామున నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయంలో భక్తులతో పిడికిలాడింది, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని, కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు, ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు ఉన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ కల్పించిన అడిషనల్ ఎస్పీ రత్నం




**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండల స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అడిషనల్ ఎస్పీ, దేవరకద్ర ఎస్ఐ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రత్నం మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, యూనిఫామ్ ధరించడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, తమ నోటీసులో ఏమైనా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు తెలియజేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగన్న పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం




**పాలమూరు సూర్య న్యూస్ :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ )46వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయం ఎదురుగా డివైఫై జిల్లా కన్వీనర్ ప్రశాంత్ జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలంటూ పోరాటం, త్యాగం, పురోభివృద్ధి లక్ష్యంగా దేశంలో యువత సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు నందించడానికి నవంబర్ 1,2,3 తేదీలలో పంజాబ్ రాష్ట్రం లుధియానా జిల్లాలో జరిగిన మొదటి మహాసభల్లో ఏర్పడిందన్నారు. నాటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందివ్వాలని, చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తుందన్నారు. దేశం అభివృద్ధి యువత శక్తిని వినియోగించడం వల్లనే సాధ్యమవుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, నందు, భాను, విజయ్, జ్ఞానేశ్వర్,భరత్,ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషి వల్లే రూ.824 కోట్లు మంజూరు

**- సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞత తెలిపేలా నేడు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ**
**- డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ**



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కృషి వల్లే మహబూబ్ నగరంలో అండర్ డ్రెయినేజీకి రూ.603 కోట్లు, తాగునీటి పైపులైన్ వ్యవస్థ కోసం రూ.221 కోట్లు మంజూరైనట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఎన్నడూ ఇంతస్థాయిలో పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరుకాలేదన్నారు. మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఇంతభారీ స్థాయిలో నిధులు మంజూరైనందుకు నేడు (గురువారం) సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞత తెలిపేలా పట్టణంలో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్, అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని, అక్కడి నుంచి మోటార్ బైక్ లతో అంబేద్కర్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, న్యూటౌన్, మెట్టుగడ్డ మీదుగా శ్రీనివాసకాలనీ వరకు అక్కడి తిరిగి క్లాక్ టవర్ వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం కృతజ్ఞతసభ నిర్వహిస్తామని అన్నారు. ఈ బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మత్స్యసహకార సంఘం పర్సన్ ఇన్చార్జ్ గోనెల శ్రీనివాసులు, ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ మైనార్టీ విభాగం అసెంబ్లీ అధ్యక్షులు ఫకృద్దీన్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## వటువర్లపల్లి సమీపంలోని ఘాట్ రోడ్ లో అదోక తప్పిన ఆర్టీసీ బస్సు. ప్రయాణికులకు తప్పిన ముప్పు.




**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం పటవర్లపల్లి సమీపంలో బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు మూలమలుపు వద్ద కంట్రోల్ కత్తి బస్సు అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా తిరిగింది. రెండు గంటలపాటు శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయి. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. కనుప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**గండీడ్ మేజర్ న్యూస్ :** జంగం రెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి శుభసందర్భంగా విష్ణు సహస్రనామ పుష్పార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటేశ్వర చార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు.

**- భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి.**





**అచ్చంపేట సూర్య న్యూస్ :** కార్తీకమాసం బుధవారం పౌర్ణమి సందర్భంగా నల్లమల అడవి ప్రాంతంలోని సేవ క్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. బుధవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా మహిళలు ఉదయాన్నే పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక పౌర్ణమి 365 వత్తుల దీపంతో ఏడాది పుణ్యం వస్తుందన్న ఆచారంతో కార్తీక మాసంలో 365 వత్తుల దీపం వెలిగించడం వల్ల ఏడాది పొడవునా దీపారాధన చేసినంత పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ దీపాన్ని 'సంవత్సర దీపం'అని కూడా అంటారు.ఇది జ్ఞానానికి,లక్ష్మీ కటాక్షానికి,పాప నివారణకు,మోక్ష ప్రాప్తికి దోహదపడుతుందని విశ్వసిస్తారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా ప్రతిరోజూ దీపం వెలిగించలేని వారికి ఇది అనుకూలమైనది.పౌర్ణమి నాడు శివకేశవుల నామాలను జపిస్తూ, ఆవు నెయ్యి, నువ్వుల నూనెతో ఈ దీపాన్ని వెలిగిస్తారు. అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో మరియు పట్టణంలోని శ్రీ మార్కండేయ శివాలయంలో, మరియు భ్రమరాంబ ఆలయంలో, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో, స్వామివారిని దర్శించుకుని కార్తీకదీపం వెలిగించి అంగరంగ వైభవంగా కార్తీక పౌర్ణమని జరుపుకున్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు.. రేంవత్ రెడ్డితోనే సాధ్యం

**- జూబ్లీహిల్స్ఉప ఎన్నికలోనూ.. బీఆర్ఎస్కు ప్రజలు మరోసారి బుద్ధి చెప్పుతారు**
**- బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారు**
**- బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**
**- ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు**



సూర్య, వనపర్తి ప్రతినిధి : ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీఎం. రేవంత్ రెడ్డి పరిపాలన కోనసాగిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కోనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మంత్రి జూపల్లి కృష్ణారావు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఉప ఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించిన జూపల్లి... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎర్రగడ్డ డివిజన్ లో బోరబండలోని సాయిబాబా నగర్ లో బుధవారం నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వృద్దులను, మహిళలను అప్యాయంగా పలుకరిస్తూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ... హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, కేటీఆర్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని, అడ్డగోలుగా రాష్ట్రాన్ని నిలువునా దోచుకుని బాకీ కార్డు పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ద్వజమెత్తారు.రాష్ట్ర ఖజానాను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబమే రౌడీ కుటుంబమని మండిపడ్డారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తే.. పునీతులా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో ఉంటే రౌడీ షీటర్లు అంటారా అని నిలదీశారు.దోచుకున్న డబ్బుతో విచ్చలవిడిగా ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా వ్యతిరేఖ బీఆర్ఎస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని కోరారు. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

## కార్తీక్ యజ్ఞం చేసిన శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ పాఠశాల

**ధన్వాడ సూర్య న్యూస్ :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కార్తీక యజ్ఞం చేయడం జరిగింది విద్యార్థుల ఆరోగ్య ఆయువు ,విద్య పరంగా మంచి ఉండాలని పాఠశాల యందు కార్తీక యజ్ఞం చేయడం జరిగింది ఇందులో పాఠశాల కరస్పాండెంట్ ఎం నారాయణ హెడ్మాస్టర్ అన్నపూర్ణ పాఠశాల సిబ్బంది లత శ్రీ, అశ్విని ,భారతి ,అనూష శిలలత అంజలి ,కిరణ్మయి జయంతి పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డిది రెండేళ్ల విధ్వంసక పాలన

**రహ్మత్ నగర్ డివిజన్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కులేదని మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.రహ్మత్ నగర్ డివిజన్లో ఆయన కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.మాగంటి సునీతను ఆదరించి ఆశీర్వదించాలని జూబ్లిహిల్స్ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానకరంగా మాట్లాడిన మంత్రులు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.జూబ్లిహిల్స్ తో పాటు హైదరాబాద్ నగరాని అభివృద్ధి చేసిన కేసీఆర్ బలపరిచిన సునితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్గల్, ఖిల్లఘణపురం,
నాగర్కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757